నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 10, డిసెంబర్ 2023 పేజీలు - 8



రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా

# కోమటిరెడ్డి బాధ్యతల స్వీకరణ

నల్లగొండ జిల్లా బ్యూరో

తెలంగాణ ప్రభుత్వం కొత్త క్యాబినెట్ లో కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి శనివారం రోడ్లు భవనాల శాఖ,సినిమాటోగ్రఫీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.ఆదివారం ఉదయం 9గం. నుంచి సచివాలయం లోని 5వ అతస్తులో ని 5ఎఫ్ 11,12,13 రూమ్ పూజ నిర్వహించి అధికారికంగా బాధ్యతల స్వీకరణ ఉంటుంది. అనంతరం కొన్ని ముఖ్యఫైల్స్ పై సంతకాలు చేయనున్నారు.

# రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సాయం 10లక్షలు





నల్లగొండ జిల్లా బ్యూరో

రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం రాష్ట్రంలో అమలు చేయబడుతున్న ఒక ప్రత్యేకమైన సమాజ ఆరోగ్య పథకం. కుటుంబానికి ఉన్న 5 లక్షల వైద్య సహాయాన్ని నేటి నుండి రాష్ట్ర ప్రభుత్వం పది లక్షలకు పెంచడం జరిగింది. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టర్ ఆవిష్కరణ చేసి ప్రారంభించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్. అన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంపానల్డ్ ఆసుపత్రుల్లో తక్షణమే అమలు రాష్ట్రంలోని పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం మహాలక్ష్మి కార్యక్రమాలను స్థానిక సంస్థల అదపను కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ జిల్లా ప్రభుత్వ కేంద్ర ఆసుపత్రిలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం భీమా

# 5 లక్షల నుండి 10 లక్షలకు పెంపు

## ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

## "మహాలక్ష్మి" పథకాలను ప్రారంభించిన స్థానిక సంస్థల కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్





నల్లగొండ జిల్లా బ్యూరో

ప్రభుత్వం ప్రతిష్టాత్యకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తూ అందుబాటులోకి తెచ్చిన మహాలక్ష్మి పథకాలను జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ముందుగా



రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 5 లక్షల నుండి 10లక్షలకు పరిమితి పెంపు పోస్టల్ ఆవిష్కరించి, పథకాన్ని ప్రారంభించిన అనంతరం మహాలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టారు. మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తూ ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సుకు స్థానిక సంస్థల కలెక్టర్ పచ్చ జెండా ఊపి పథకాన్ని ప్రారంభించారు. మహిళలు, బాలికలు, విద్యార్థినులతో కలిసి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి నుండి క్లాక్ టవర్ వరకు కలెక్టర్ సైతం బస్సులో ప్రయాణం చేశారు. బస్సుల్లోని మహిళలకు ఎలాంటి చార్జీలు లేకుండా జీరో ఫేర్‌తో కూడిన మహాలక్ష్మి టికెట్ లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఉచిత రవాణా వసతిని అందుబాటులోకి తేవడం పట్ల మహిళలు హర్షాతిరేకాలు వెలిబుచ్చుతూ, ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్.ఎం.శ్రీదేవి, డీ.ఎం.రాం మోహన్ రెడ్డి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. లచ్చు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ డి.యం.హెచ్.ఓ. వేణుగోపాల్, డి.ఆర్.డి.ఓ కాళింది, డి.సి,హెచ్.ఎస్. డా.మాతృ, మెప్మా పి.డి. కరుణాకర్, డి.పి.ఆర్.ఓ పి. శ్రీనివాస్ తదదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప పడిపూజ మహోత్సవం





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని వాసవీమాత ఆలయంలో కొండమల్లేపల్లి పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజా మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ పడిపూజను కేరళకు చెందిన తంత్రి సత్యనారాయణ గురుస్వామి ఆధ్యర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన అయ్యప్ప దీక్ష మాలాధారణ భక్తులతో పాటు దేవరకొడ, చింతపల్లి, పెద్దవూర మండలాలకు చెందిన అయ్యప్ప మాలధారణ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహ, నీల లక్ష్మయ్య, పసునూరి యుగేందర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు ఊరె జనార్ధన్, కార్యదర్శి గౌరు వెంకటేశ్వర్లు, యువజన సంఘం ముఖ్య సలహాదారు నీల విజయకుమార్, అధ్యక్షుడు బూరుగు శ్రీకాంత్, కార్యదర్శి కామిశెట్టి హరీష్, కోశాధికారి సముద్రాల మహేష్, వూరే నరేష్, కండె శ్రీనివాస్, జగదీశ్వర్, రామ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారికి బంగారు చెడీలు, వెండి కళాశాల బహుకరణ

## 10 లక్షలు విలువ గల సామాగ్రి



వివరాలు 3లో

సూర్య



# కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలకు శ్రీకారం

## హర్షం వ్యక్తం చేస్తున్న మహిళా మణులు

## ఉచిత బస్ ప్రయాణాన్ని ప్రాంభించిన

## మున్సిపల్ చైర్మన్, అల్లంపల్లి నరసింహ





దేవరకొండ, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలలో ఒక్కొక్కటి అమలుకు నోచుకుంటూ ముందుకు సాగుతుంది. శనివారం మహాలక్ష్మి పథకం కింద ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణాన్ని దేవరకొండ బస్టాండ్ లో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, వార్డ్ కౌన్సిలర్ కొంఢ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్, డిపోమేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్లంపల్లి నరసింహ మాట్లాడుతూ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సిక్స్ గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని, అందులో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల 2500 చొప్పున ఆర్ధిక సహాయంగా రూ. 500కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని చెప్పి, నేడు హామీలలో భాగంగా ఉచిత బస్ ప్రయాణ సదుపాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించారు. అలాగే చేయూత పథకం ద్వారా నెలకు 4000 పెన్షన్, 10 లక్షల ఆరోగ్య శ్రీ భీమా అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇందులో 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ భీమా పథకాన్ని



అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. మిగిలిన గృహ జ్యోతి పథకం ద్వారి ప్రతి ఇంటికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు అందిస్తామని తెలిపారు. అంతేకాకుండా రైతు భరోసా కిం కౌలుకు ఎకరానికి 15000 చొప్పున వ్యవసాయ కూలీలకు 12000 చొప్పున ఆర్ధిక సాయంతో పాటు, వరి పంటకు క్వింటాకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అంతేకాకుండా యువ వికాసం ద్వారా విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇవి కాక ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఐదు లక్షల రూపాయల ఆర్ధిక సాయంతో పాటు, ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని ఆయన తెలిపారు. వీటిలో ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల వరకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్ ప్రయాణంతోపాటు, ఆరోగ్యశ్రీ భీమా పథకం ద్వారా పది లక్షల రూపాయలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆయన పేర్కొనానరు. రానున్న రోజుల్లో మిగిలిన నాలుగు పథకాలను కూడా అమలు చేయడానికి ప్రభుత్వ కసరత్తు చేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీలు నల్లగాస్ జాన్ యాదవ్,నున్సావత్ పార్వతి, మాజీ మార్కెట్ చైర్మన్‌లు ముక్కామల వెంకటయ్య గౌడ్, శిరందాస్ కృష్ణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వడిత్య దేవేందర్ నాయక్, కౌన్సిలర్స్ కొంఢ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్, నేతల భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ కొర్ర గౌతమి, శ్రీను, ఎస్ ఉమా మహేశ్వర్, కొర్రరాం సింగ్, కుమార్ నాయక్, కంట్రోటర్స్ ఆర్ ఎస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ సోల్జర్స్ ఆధ్వర్యంలో ఆర్ధిక సహాయం



నకిరేకల్, మేజర్‌న్యూస్ : నకిరేకల్‌కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సంస్థ ఆపదలో ఉన్న వారిని ఆర్ధికంగా ఆదుకొని దాతృత్వాన్ని చాటుకున్నారు. తిరుమలగిరి సాగర్ మండలం రంగుండ్ల గ్రామనికి చెందిన ఎల్లబోయిన వీరాంజనేయలు రమాదేవి దంపతుల కూతురు కావ్య(4)కు లంగ్స్ ఇన్‌ఫెక్షన్ రావడంతో హైద్రాబాద్‌లోని పారమిత హస్పిటల్ చికిత్స చేయిస్తుండగా ఆపరేషన్‌కు డబ్బులు లేక లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారిని సంప్రదించగా వారు పాప ఆపరేషన్ నిమిత్తం 21,700 రూపాయలు ఆర్ధిక సహయంగా అందజేశారు. ఇందుకు గానూ వీరాంజనేయులు ఫౌండేషన్ వారికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ పౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కృష్ణ ప్రసాద్, నరేంధర్, కాంత్రి, ప్రవీణ్, ప్రసాద్, సతీష్, సైదులు, విష్ణు, నాగాచారి, శంకరయ్య, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిమాని

# ఖమ్మం నుంచి శ్రీశైలం వరకు పాదయాత్ర



నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి అధికారంలోకి తెచ్చిన రేవంత్ రెడ్డికోసం పాదయాత్ర చేస్తానని ఒంటరిగా శ్రీశైలం బయలుదేరి వెళుతున్నానని కాంగ్రెస్ పార్టీ అభిమాని రేవంత్ రెడ్డి కోసం మొక్కిన మొక్కును శ్రీశైలం పాదయాత్ర వరకు రేవంత్ రెడ్డి సంకల్పంతో బయలుదేరాను. ఖమ్మం బస్ డిపో నుంచి శ్రీశైలం పాదయాత్ర చేస్తానని మొక్కిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి అభిమాని ఆర్టీసీ బస్ డ్రైవర్ వీర లింగయ్య యాదవ్ తండ్రి నరసింహా గ్రామం వెంకటాయపాలెం మండలం రఘునాథపాలెం జిల్లా ఖమ్మం వాసి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ డ్రైవర్ ఖమ్మం డిపోలో ఆర్టీసీ డ్రైవర్‌గా ఉద్యోగం చేస్తూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుకోని ముఖ్యమంత్రి రేవంత్ అయిన వెంటనే ఖమ్మం బస్ డిపో నుంచి శ్రీశైలం పాదయాత్ర చేస్తానని మొక్కిన రేవంత్ రెడ్డి అంటే నాకు చాలా అభిమానం గౌరవం ఉన్నది. అందుకే రేవంత్ రెడ్డి కోసం మొక్కిన మొక్కును శ్రీశైలం బయలుదేరానని పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలిపారు. నేరేడుచర్ల పట్టణ కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్ వీర లింగయ్య యాదవ్ ను ఆఫీసుకు పిలిపించి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్ నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, రాచకొండ అజయ్ బాదే, నాగరాజు, కోటేశ్వరరావు, రామకృష్ణ, సాయి పాల్గొన్నారు.

# గ్రామీణ తపాల ఉద్యోగుల సమ్మెను జయప్రదం చేయండి

## ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్, యూనియన్ నేషనల్ యూనియన్




మునగాల, మేజర్‌న్యూస్ : గ్రామీణ తపాల ఉద్యోగుల సమ్మె నుఈ నెల 12 నుండి జయ ప్రదం చే యాలని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్, యూనియన్ నేషనల్ యూనియన్ ఆధ్వర్యంలొ శుక్రవారం మునగాలలో సమ్మెపోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా తపాల ఉద్యోగుల సంఘం సూర్యాపేట డివిజన్ కన్వినర్ జి నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగులకు 8 గంటల పని, పించన్‌తో అన్ని ప్రయోజనాలు కల్పించాలణి సీనియర్ ఉద్యోగులకు 12,24,36 సంవత్సరాల సర్వీసుకు అదనపు ఇంక్రిమెంట్ కల్పించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ 5 లక్షలకు గ్రాట్యూటీ 5 లక్షలకు పెంచాలని కుటుంబ సభ్యులకు వైద్యం సౌకర్యం కల్పించాలని టార్గెట్ మేళా వేదింపులు నిలిపి వెయాలని డిమాండ చేసారు. సమ్మెలో గ్రామీణ తపాల ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలొ బిపిఎంలు వెంకట రమణా రెడ్డి, బ్రహ్మ చారి, మన్సూర్ అలీ,పుల్లయ్య, యాకన్నా, సనిలసందీప్ నరేష్, దివ్య, స్వాతి, సరస్వతి పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ప్రజా భవన్ వరకు పాదయాత్ర

## ఇటికల చంద్రశేఖర్



చివ్వెంల, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన తరువాత ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేస్తూ, కరీంనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొన్న ప్రభాకర్ కు మంత్రి పదవి ఇచ్చినందుకు గాను సిఎం రేవంత్ రెడ్డి, ఎఐసిసి మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలకు ధన్య వాదములు తెలియజేస్తూ రాహుల్ గాంధీ జన జాగృతి సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కంటు రామకృష్ణ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ ఇటికల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి హైదరాబారు జ్యోతిరావు పూలే ప్రజాభవన్ వరకు పాదయాత్ర చేపట్టారు. శనివారం సూర్యాపేటలో పాదయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇటికల చంద్రశేఖర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రావాలంటే, మహిళలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. తమ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రతి గ్రామంలో ప్రచారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటు రామకృష్ణ, తేజవత్ వెంకన్న నాయక్, నజిముద్దీన్, మల్సూర్, వెంకన్న, సైదులు, అంజి, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారికి బంగారు చెడీలు, వెండి కళాశాల బహుకరణ

## 10 లక్షలు విలువ గల సామాగ్రి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి హైదరాబాద్‌కు చెందిన మహాలక్ష్మి గ్రూప్ కంపెనీ అధినేతలు రెండు బంగారు చెడీలు, మరో 5 కలశాలు బహూకరించారు ఇనుకొండ చంద్రారెడ్డి లక్ష్మీ దంపతులు రెండు లక్షల విలువచేసే రెండు కేజీల ఐదు వెండి కలశాలను బహూకరించారు. మహాలక్ష్మి గ్రూప్ కంపెనీ చైర్మన్ వినుకొండ చంద్రారెడ్డి ప్రతినిధులు ఏ పురుషోత్తం శ్రీ భాస్కర్ శ్రీ హర్షవర్ధన్లు రెండు బంగారు పూతతోగల చెడీలను స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీఈవో భాస్కర్ శర్మ, ఏఈఓ రఘు, ఆలయ అధికారులు సురేందర్ రెడ్డి, రాజన్ బాబు, నాయకులు కాంటెకర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలు మారడంతో జాతకాలు మారాయి

## నాడు బీఆర్ఎస్ నేడు కాంగ్రెస్

## ఒకే నియోజకవర్గం నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు ఇద్దరు ఉద్యమకారులే

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి నియోజకవర్గంలోని ఇద్దరు బీఆర్ఎస్ నాయకులు పార్టీ మారడంతో వారి జాతకాలే మారిపోయాయి. తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన మందుల సామేల్ తొలిసారిగా కాంగ్రెస్ అభ్యర్థిగా అసెంబ్లీ బరిలో దిగి బంపర్ మెజార్టీతో తుంగతుర్తి ఎమ్మెల్యేగా గెలుపోందగా.. అదే నియోజకవం నల్లగోండ జిల్లా శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన వేముల వీరేశం నకిరేకల్ ఎమ్మెల్యేగా బంపర్ మెజార్టీతో గెలుపోందారు. ఉద్యమకారుడైన మందుల పామెల్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు సార్లు రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్ చైర్మన్‌గా నియమించింది. 2023లో తుంగతుర్తి నుండి బీఆర్ఎస్ నుండి టికెట్ ఆశించిన సామెల్‌కు టికెట్ రాకపోవడంతో ఆయన ఆ పార్టీకి రాజీనామా చేశారు. వేముల వీరేశం 2014లో బీఆర్ఎస్ నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపోంది 2018 ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. అయినా నిత్యం ప్రజలలో ఉండి ప్రజలకు సేవలందించారు. 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి గెలిచి అత్యధిక మెజార్టీ సాధించారు. ఇరువురు విద్యార్థి ధశనుండి కమ్యునిస్టు భావజాల సూర్తితో స్వరాష్ట్ర తెలంగాణ కోసం మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించగా.. ఉద్యమ పార్టీలో విభేధాలతో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేసి ప్రస్తుతం ఇద్దరు ఎమ్మెల్యేలుగా బంపర్ మెజార్టీ (50వేలకు పైచీలకు)తో గెలపోందటం విశే షం. స్వతాగా పేద, దళిత కుటుంబం , తెలంగాణ ఉద్యమ నేపద్యం, పార్టీ పదవులతో సమకాలికంగా ఉండటం మరో విశేషం. కాగా మందుల సామెల్ తోలి సారిగా అడుగుపెడుతుండగా, వేముల వీరేశం అప్పుడు టీ ఆర్ఎస్ తరుపున, ప్రస్తుతం కాంగ్రెస్ తరుపున రెండవ సారి ఎమ్మెల్యేగా అసెంబ్లీతో అడుగుపెట్టనున్నారు. ఇరువురు ఎమ్మెల్యేలుగా గెలుపోందడంతో నియోజకవర్గ ప్రజలు సంతోషాన్ని వెలి బుచ్చుతున్నారు.





# మాలాధారణ స్వాములకు అన్నదానం



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప దేవాలయ సముదాయంలో శనివారం అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని దాతలు జనగాము నాగలక్ష్మి వెంకన్న గౌడ్, అకారం అరుణ శ్రీనివాస్ నిర్వహించారు. దాతలను గురుస్వాములు శాలువాలతో సన్మానించారు. అయ్యప్ప దీక్ష గురు స్వామి చిట్టెడు ప్రభాకర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్ష స్వాములు సత్తయ్య గురుస్వామి, రెడ్డిమల్ల శ్రీనివాస్ స్వామి, లింగము స్వామి, గణేష్ స్వామి, నగేష్ స్వామి, జనార్ధన స్వామి, సైదులు స్వామి, కుమారు స్వామి తదితర స్వాములు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో





శ్రీ అయ్యప్ప స్వామి మాలదారుల నిత్య అన్నదానం కార్యక్రమంలో భాగంగా శనివారం అయ్యప్ప మాలదారులకు భక్తులు బొడ్డుపల్లి మైసయ్య - యాదమ్మ దంపతులు మాలదారులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నదానం చేయడం మా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్ గౌడ్, తొర్పునూరి నర్సింహ గౌడ్, సవుడోజు మల్లేష్ చారి, కళ్లెం నాగరాజు గౌడ్, చేవగొని మహేష్ గౌడ్, బత్తుల మల్లేష్గ గౌడ్, చెరుకు రాము, వంగూరి శ్రీను, కొత్తోజు వెంకట్ చారి, పొల్దాస్ రాజేష్, చేవగొని గణేష్, సన్నిదానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన మాజీ సర్పంచ్

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన బోదాస్ యాదయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందారు వారి కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యా రాణి ఉపేందర్ రెడ్డి పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు




ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో మంగ జగన్, గూడూరు వెంకటరెడ్డి, కొండే కిష్టయ్య, వేముల బిక్షపతి, గోపగాని కుమార్, మంగ బాలయ్య, మొగిలి పాక బొందయ్య పాల్గొన్నారు.

# నేడు సుంకిశాలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అధ్యయనోత్సవ సహిత 26వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వేద పండితులచే స్వామివారి కళ్యాణం ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి విచ్చేస్తున్నారని అదేవిధంగా ముఖ్య అతిథులు పాల్గొంటారని వారు పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ కళ్యాణానికి వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఉత్సవ కమిటీ కోరారు.

# ఆలయంలో జోడు సేవ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహ స్వామి పుణ్య క్షేత్రంలో శనివారం అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసిం హ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవ మూర్తులను పంచా మృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధ నతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామి వారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 62,31,717. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి సి.వి. భాస్కర్ రెడ్డి. వీరికి సూపర్డెంట్ రాజన్ బాబు లడ్డు ప్రసాదం అందజేశారు.

# అధికారులు కబ్జాదారుల నుండి ఈదమ్మ భావికుంట భూమిని రక్షించాలి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మున్సిపల్ పరిధిలోని ఈదమ్మ బావి కుంట భూమిని కబ్జాదారుల నుండి అధికారులు కాపాడాలని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుర్కంటి బాలకృష్ణ రెడ్డి కోరారు. శనివారం పత్రికా ప్రకటన ద్వారా సుర్కంటి బాలకృష్ణారెడ్డి తెలుపుతూ చౌటుప్పల్ పురపాలక పరిధిలోని సర్వేనెంబర్ 123లో ఉన్న సుమారు రెండు ఎకరాల ఐదు గుంటల భూమి ఉన్న ఈదమ్మ బావి కుంటను కొంతమంది కబ్జాదారుల కోరల్లో చిక్కుకొని అన్యాక్రాంతానికి గురవుతుందని తక్షణమే అధికారులు అట్టి భూమిని సర్వే చేయించి కబ్జాదారుల కోరల నుంచి స్వాధీనం చేసుకొని ప్రభుత్వ అవసరాల కోసం వినియోగించాలని డిమాండ్ చేశారు. అట్టి భూమిని కబ్జా చేసిన కబ్జా దారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను కోరారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ దూదిపాల వేణుదర్ రెడ్డి కేక్ కట్ చేసి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు డాక్టర్ వేణుదర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఊట్కూరు వేమన్ రెడ్డి, సీనియర్ నాయకులు కాసర్ల వెంకటయ్య, గంధం సురేష్, రామావత్ లాలునాయక్, గడ్డం శ్రీరాములు, రమావత్ రవి నాయక్, రమావత్ రాజు నాయక్, కోట్ల జగదీష్, అందుగుల లింగయ్య, బూడిద మల్లేష్, కైసర్ ఖాన్, కందుల వెంకట్ రెడ్డి, పాండు నాయక్, కృష్ణ నాయక్, నాయిని ప్రభాకర్ రెడ్డి, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**నూతనకల్ :** కాంగ్రెస్ పార్టీ జాతీయ సీనియర్ నాయకురాలు తెలం గాణ తల్లి



సోనియమ్మ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కట్టుబడి ఉండి పక్క రాష్ట్రంలో పార్టీనీ పూర్తిస్థాయిలో కోల్పోయిన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను తీర్చిన తల్లి సోనీయమ్మ రుణమును కాంగ్రెస్ పార్టీని గెలిపించి తీర్చు కున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న, స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, నాయకులు తొనుకునూరి సైదులు గౌడ్, ఉప్పుల పాపయ్య, దరిపల్లి వీరన్న, జటంగి గణేష్, గుగులోత్ కృష్ణా నాయక్, లావుడియా సజ్జన్ నాయక్, మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు అనుబంధ సంఘాలు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో సోనియా గాంధీ జన్మదిన



వేడుకలను సర్పంచ్ గుర్రం సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షుడు లింగాల రామచంద్రయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి మిఠాయిలు, పండ్ల పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కట్టుబడి ఉండి రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియమ్మ అని కొనియాడారు.ఈసారి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గుర్తించి తల్లి రుణం తీర్చుకోవాలని ప్రజలంతా ఓట్లు వేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జలగం యోగా నందం, లింగాల వెంకన్న, చిర్ర శ్రీనాథ్ గౌడ్, సత్తయ్య, సీతారాములు, పసుల సుధాకర్, రవి యాదవ్, రాములు గౌడ్, నాగలింగం, సతీష్, గౌతమ్, మహేష్, మధు, నరేష్, జనార్ధన్, సోమయ్య, మల్లేష్,అంజి తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** తెలంగాణ ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ





జన్మదినోత్సవం సంధర్భంగా పాలాభిషేకం చేసి, కేక్ కటింగ్ చేసిన యాదాద్రి మండల, పట్టణ అధ్యక్షులు నాయకులు, యాదాద్రి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్స్, నాలుగు కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన తెలంగాణ తల్లి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గౌరవ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా హేమెందర్ గౌడ్, తదనంతరం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా 6గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పదకం (1)మహిళలకు ఉచిత భస్ సౌకర్యం. ప్రారంభం (2)రాజీవ్ ఆరోగ్య శ్రీ ఆరోగ్య సమస్యల చికిత్సల కోసం 10లక్షల వరకు పెంపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.హనుమంతు జెండగే, యాదాద్రి ఆలయ ఈవో గీతా రెడ్డి, డిటిఓ సురేందర్ రెడ్డి, యాదాద్రి కాంగ్రెస్ మండల అధ్యక్షులు కానుగు భలరాజ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బందరాపు బిక్షపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపాల్లి భారత్ గౌడ్, 8వార్డు కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్ యాదవ్, గుడ్ల వరలక్ష్మి, సుడుగు జీవన్ రెడ్డి, పచ్చిమట్ల మనోజ్, బిట్టు కిషోర్, గుండు జ్యోతి, తదితర కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** తెలంగాణ చరిత్రలో పేరు మరవ రానిది తెలంగాణ తల్లి సోనియమ్మ





అని ,నాలుకోట్ల తెలంగాణ ప్రజల తరపున సోనియా గాంధీ 72వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు మండల అధ్యక్షుడు అంగిరేకుల. నాగభూషణం, ఎంపీపీ కొందూరు. పవన్ కుమార్ తెలిపారు. సోనియా గాంధీ 72వ జన్మదిన వేడుకలు చింతపల్లి మండల కేంద్రంతో పాటు వెంకటం పేట, కురుమేడు, సాయి రెడ్డిగూడెం,గోడ కండ్ల, నాగార్జునసాగర్ హైవే ఉడిపి హెూటల్ సమీపంలో మాల్ వెంకటేశ్వర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊరే లక్ష్మణ్, మండల అధ్యక్షుడు అంగిరేకుల .నాగభూషణం ,,ఎంపీపీ కొందురు. భవాని పవన్ కుమార్, జిల్లా నాయకులు అంగిరేకుల. గోవర్ధన్ ,మాజీ జెడ్పిటిసి హరినాయక్, సాయిరెడ్డిగూడెం సర్పంచ్.కె. రవీందర్ గౌడ్, కురుమేడు సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, యువ నాయకులు చిక్కొండ సాయిరాం, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, అనంతుల రామకృష్ణ గౌడ్, కేతావత్ కిషన్ నాయక్, ఎండి. ఖలీల్ బేగ్, నాగిల్ల రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తీదేడు, చింతపల్లి, కురుమేడు, గోడకొండ్ల, మాల్ విటి నగర్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు, యువ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, తదితరులు ఉన్నారు. కేక్ కటింగ్ అనంతరము వృద్ధులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేశారు. పోలేపల్లి రామ్‌నగర్‌లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.





**వలిగొండ :** మండల పరిధి లోని టేకుల సోమవారం గ్రామంలోని సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం మైనార్టీ నాయకులు అబ్దుల్ రావు ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు పండ్ల పంపిణీ చేశారు అనంతరం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్చిన సోనియా గాంధీ కి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించి ఆమె కానుకగా ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు దానయ్య మహమ్మద్ అబ్దుల్ సమ్మద్, మారగోని శ్రీనివాస్ గౌడ్, బైరు నాగేష్ గౌడ్, మామిడి నరేందర్ రెడ్డి, మద్దెల రాజు, అంబాల నరేందర్, సామ సుమన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు మండలంలో



ఘనంగా నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు భారీగా హాజరై సోనియా గాంధీ బర్డే కేకును కట్ చేసి బాణసంచా కలచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎన్నమనేని రవీందర్ రావు, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నిలిమ చంద్రశేఖర్, నాయకులు రాందాస్ శ్రీనివాస్ ముద్దం నరసింహ గౌడ్, అజిలాపురం సర్పంచ్ దండేటికర్ అనసూయ అంజయ్య, తిరుగండ్లపల్లి సర్పంచ్ జంగయ్య, తమ్మడపల్లి సర్పంచ్ కొట్టం మాధవి రమేష్, సీనియర్ నాయకులు ఈదరాములు, పల్లె మల్లేష్, గొట్టిముక్కుల దేవేందర్, మర్రిగూడ ఉప సర్పంచ్ గౌర్రె అలివేలు నరసింహ, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, వంపు వెంకటయ్య, యూత్ అధ్యక్షులు బేత వెంకటేష్, దండేడ్కర్ మల్కాజి, మాధగోని శ్రీనివాస్, మహేష్ తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

**వలిగొండ :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ 77వ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన సందర్భంగా ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఇచ్చిన ఘనత సోనియా గాంధీకి దక్కిందని అంతేకాకుండా వారి కుటుంబం మొత్తం కాంగ్రెస్ పార్టీ కోసం అంకితం చేశారని వారు ఏ రోజు కూడా పదవులకు గురించి ఆలోచించలేదని పార్టీ కోసమే పని చేశారని అన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూత్రి రమేష్ రాజ్, మండల పార్టీ పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, ఎంపీటీసీలు కుందారపు యశోద కొమురయ్య పల్లెర్ల భాగ్యమ్మ, రాజు, పబ్బు సురేందర్, బత్తిని సహదేవ్ కాసుల వెంకన్న బద్దం సంజీవరెడ్డి బడుగు సత్యనారాయణ గుండు దానయ్య అబ్దుల్ రావుఫ్ ఎండి సయ్యద్ బత్తిని నాగేష్ గౌడ్ గంగాపురం దైవ దినం తుమ్మల శ్రీనివాస్ మైసొల్ల ప్రవీణ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి పథకం ప్రారంభం



హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ బస్టాండ్‌లో నల్లగొండ డిపో హాలియా నుండిమాచర్ల వెళ్లే బస్సులో 2 గంటల 30 నిమిషాల సమయంలో మొదటిసారి మహిళలకు టిక్కెట్ లేకుండా ఫ్రీ ప్రయాణం చేయడం జరిగినది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని తొలి బస్సులో ప్రయాణించే మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వాన్నికి కృతజ్ఞతలు తెలుపుతూ సోనియా గాంధీ పుట్టిన రోజున నుండి తెలంగాణలో బస్సులో ఫ్రీగా వెళ్లడం ద్వారా. ప్రజలు దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయని మహిళలు సంతోషంగా కోరుచున్నారు.

**చిట్యాల :** మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ



సౌకర్యం కల్పించే 'మహిళలకు ఉచ్చిత బస్సు ప్రయాణ' కార్యక్రమాన్ని నార్కెట్‌పల్లి బస్ డిపో ఆవరణలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రారంబించారు. అనంతరం పిల్లలతో కలిసి ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే ప్రయాణించారు ఈ సంధర్బం గా మాట్లాడుతూ సోనియా గాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9 తెలంగాణకు పండగ రోజని, తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారన్నారు. తెలంగాణ ప్రజల కోసం సోనియమ్మ ఆరు గ్యారెంటీలను ప్రకటించారని ఇచ్చిన మాట ప్రకారం వాటిలో  రెండు పథకాలను శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిండం జరిగింది.మహిళలు ఈరోజు నుంచి రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకైనా ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. మహిళల కళా నెరవేర్చే దిశగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. అంతకు ముందుకు అసెంబ్లీలో ప్రమాణం స్వీకారం చేసి తొలిసారి నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా చిట్యాల లో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,పోకల దేవదాస్,గుడిపాటి లక్ష్మీ నరసింహ, కాటం వెంకన్న,ఎద్దుల పూరి కృష్ణ,ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్,ఎండి ఇబ్రహీం, జంపాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



**చింతపల్లి :** ఆర్టీసీ ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం ప్రారంభించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చింతపల్లి ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. మాల్ బస్టాండ్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలకు మిఠాయిలు తినిపించి బస్సులో పంపించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు, యువతులు, విద్యార్థులు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గ్రామాలకు ప్రయాణం చేయాలంటే ఎంతో వ్యయ ప్రయాసతో కూడిన పని అని, ఇప్పుడు ఆ బాధ తీరిందని వారు అన్నారు. నూతన  ప్రభుత్వం ఈ ఉచిత పథకం ఏర్పాటు చేయడం పట్ల పలువురూ  హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ బేగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంట్రోలర్. శేయిలమ్మ, ఆర్టీసీ సిబ్బంది, మహిళలు తదితరులు ఉన్నారు. నూతన ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పడడం చేయడం పట్ల ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం వర్కింగ్ ప్రెసిడెంట్ అనిత నర్సిరెడ్డి, ఊరే శ్రీదేవి లక్ష్మణ్,  చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల భాగ్యలక్ష్మి గిరి అంగిరేకుల విజయ గోవర్ధన్, రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, తీదేడు సర్పంచ్ జితేందర్ రెడ్డి, పద్మ ఫుల్ సింగ్ నాయక్, రఫియా ఖలీల్ బేగ్, కురుమేడు గ్రామానికి చెందిన యువ నాయకులు చిక్కొండ సాయిరాం, తల్లి. రాజ్యలక్ష్మి,  ఉప్పు శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఖలీల్, కార్గో సర్వీస్ మెయింటెనెన్స్ సుధాకర్, వివిధ  గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ కార్యకర్తలు హర్ష వ్యక్తం చేశారు.


**కోదాడ :** కోదాడ ఆర్టీసీ డిపోలో మహాలక్ష్మి పథకాన్ని ఆర్డీఓ సూర్యనారాయణ





ప్రారంభించారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిపో మేనేజర్ శ్రీహర్ష, అసిస్టెంట్ మేనేజర్ సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, బషీర్, పార సీతయ్య, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు సామినేని ప్రమీల, షాబుద్దీన్, పాండు, శ్రీధర్, బాగ్దాద్ పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం



రాష్ట్రంలో మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేసే సౌకర్యం కల్పించడంతో మహిళా లోకం హర్షం వ్యక్తం చేస్తుందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. శనివారం  రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో  శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఉన్న బస్ స్టేషన్‌ను మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సందర్శించారు. ఈ సందర్భంగా బస్సులలో ప్రయాణిస్తున్న మహిళలను ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు సౌకర్యం గురించి వారి స్పందనను తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే మహాలక్ష్మి పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో మహిళా లోకం హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. ఇచ్చిన ఆరు పథకాలలో వెంటనే రెండు పథకాలను అమలు పరిచినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రపకారం 6 పథకాలను కచ్చితంగా అమలుపరుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో  బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**నల్గొండ టౌన్ :** ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వలన రాష్ట్రంలో ఉన్నటువంటి లక్షల మంది ఆటో డ్రైవర్లు తమ ఉపాధిని కోల్పోయి రోడ్డును పడే ప్రమాదం ఉంది కావున మాకు జీవనభృతి కింద ప్రతి నెలకు 15000 రూపాయలు ఇవ్వాలి ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల రాష్ట్రంలో ఉన్నటువంటి లక్షలాది మంది 15 లక్షల మంది ఆటో డ్రైవర్లు తమ ఉపాధిని కోల్పోయి రోడ్డున పడే ప్రమాదం ఉంది. కావున మా ఆటో కార్మికులకు నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మాకు తగిన పరిష్కారం చూపించాలి ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానాలు ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే అమలు చేస్తాము అన్నారు. ఇప్పటివరకు మా ఆటో మోటార్ రవాణా కార్మికుల సమస్యలపై మీరు ఎక్కడ ప్రస్తావన చేయలేదు దీనికి గాను యావత్ తెలంగాణ ఆటో కార్మిక వర్గం ఆందోళన చెందుతున్నాము నూతనంగా ఏర్పడినటువంటి ప్రభుత్వంలో మా సమస్యలు పరిష్కారం మాకు శుభవార్త తెలుపుతారని ఆశించినాము కానీ మా ఉపాధి కోల్పోయే విధంగా అయినాయి మా కుటుంబాల రోడ్డున పడే బాధ ఉన్నది. అవి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్లు ఆందోళన చెందుతున్నాము కావున ఆటో కార్మికులకు నెలకు 15000 రూపాయలు జీవన భృతి క్రింద ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. తెలంగాణ ఆటో మోటార్ డ్రైవర్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య కళాభవన్ నందు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుకుని తెలంగాణ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి మా ఉపాధిని కాపాడండి అని విజ్ఞప్తి చేస్తున్నాము లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆకలి చావుల ఏర్పడతాయని తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా మాకు ఉన్న కొన్ని సమస్యలు తమ దృష్టికి తీసుకు వస్తున్నాము. 1) మాకు జీవనభృతి కింద నెలకు 15000 రూపాయలు ఇవ్వాలి, 2) ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి, 3) ఆటో మోటార్ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, 4) మా యూనియన్ తరపున అర్హులైన వారికి డబుల్ బెడ్రూమ్‌లు కేటాయించాలి, 5) పక్క రాష్ట్రంలో ఇస్తున్నట్లుగా మీరు వాగ్దానం చేసిన విధంగా సంవత్సరానికి 12000 రూపాయలు బండి కాగితాలు చేయించుకోవడానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలి తెలంగాణ ఆటో మోటార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు శ్రీ వేముల మారయ్య గారు ఉపాధ్యక్షులు శాతం రమేష్ గారు ప్రధాన కార్యదర్శి చిన్నం బాల నరసింహ తెలంగాణ ఆటో మోటార్స్ ట్రేడ్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్గొండ డిస్టిక్ ప్రెసిడెంట్ మహమ్మద్ నాజర్ అలీ మిర్జా శ్రీనివాస్ నిరంజన్ సాయి రామకృష్ణ, నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ డిస్ట్రిక్ట్ సెక్రటరీ మహమ్మద్ పర్వేజ్ వివిధ జిల్లాల ముఖ్య అధ్యక్ష కార్యదర్శులు అందరూ పాల్గొన్నారు.

# బాలునాయక్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

## మండల కాంగ్రెస్ నేతల డిమాండ్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొత్తగా కొలువుతీరిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంత్రివర్గంలో దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన నేనావత్ బాలునాయక్కు  మంత్రి స్థానం కల్పించాలని కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఏకగ్రీవంగా విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పాల శీతలీకరణ  కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గిరిజన స్థానంలో బాలునాయక్ మంత్రివర్గంలో స్థానం కల్పించినట్లయితే వెనుకబడిన ప్రాంతమైన దేవరకొండ నియోజకవర్గం  మరింత అభివృద్ధి చెందడానికి  వీలుంటుంది అన్నారు. పరిపాలన అనుభవం ఉన్న బాలు నాయక్‌కు పదవి ఇవ్వాలని కోరినారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన బాలు నాయక్‌కు కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఊట్కూరు వేమన్ రెడ్డి, సీనియర్ నాయకులు రామావత్ లాలునాయక్, సర్పంచ్ గడ్డం శ్రీరాములు, సర్పంచ్ రమావత్ రవి నాయక్, రమావత్ రాజు నాయక్, కోట్ల వెంకటయ్య, కోట్ల జగదీష్, గంధం సురేష్, అందుగుల లింగయ్య, బూడిద మల్లేష్,తోటపల్లి వెంకటయ్య, కైసర్ ఖాన్, కందుల వెంకట్ రెడ్డి, పాండు నాయక్, కృష్ణ నాయక్, నాయిని ప్రభాకర్ రెడ్డి, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీసత్యసాయి ఆశ్రమంలో గాయత్రీ దేవి యజ్ఞం



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని శ్రీసత్యసాయి ఆశ్రమంలో శనివారం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గాయత్రీ దేవి యజ్ఞంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లలితా, విష్ణు సహస్రనామాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి నెల రెండో శనివారం ఆశ్రమంలో యజ్ఞం నిర్వహించనున్నట్లు తెలిపారు. యజ్ఞం పూర్తి అనంతరం హాజరైన భక్తులకు అన్నదానం  నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సముద్రాల ధనయ్య, కాలం ప్రతాప్ రెడ్డీ, రాచమళ్ల నర్సింహ, చంద్రమౌళి, జగన్, దాచేపల్లి వెంకటేశ్వర్లు, మంచికంటి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య



### చెవగోని వెంకటేష్ గౌడ్ దంపతుల

# పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన మిత్రులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : బారాసా మున్సిపల్ సహాయ కార్యదర్శి పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన మిత్రులు. చౌటుప్పల్ మున్సిపల్‌లోని భారాసా సీనియర్ నాయకులు చెవ్వగొని వెంకటేష్ గౌడ్ – కవిత దంపతుల పెళ్లిరోజు వేడుకలను శనివారం తన మిత్రులు ఘనంగా నిర్వహించారు. ఇటువంటి పెళ్లి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారికి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఎరసాని సతీష్ కుమార్, కనకమోని శ్రీనివాస్, అంతటి రాజేష్ గౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




మునుగోడు, మేజర్‌న్యూస్ : నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలను శనివారం మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణ సంచాలు కాల్చి స్వీట్ల పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం కుటుంబం చేతిలో బందీ అయింది అని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు పట్టం కట్టరన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే పేద ప్రజల సంక్షేమ పాలన సాగించే విధంగా కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పథకం, 10 లక్షల ఆరోగ్య బీమా పథకం అమలులోకి తీసుకురావడంతో పేద ప్రజలకు న్యాయం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మాజీ ఎంపీపీ పోలగోని సత్యం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, మేకల మల్లయ్య, కుంభం చెన్నారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నక్క వెంకన్న,కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోయపర్తి లింగయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చారి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి రఫీక్, తాటికొండ సైదులు, ఎండీ అన్వర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కాటం వెంకన్న , మాధగోని యాదయ్య , సాగర్ల లింగస్వామి , మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్ , బండారు మల్లేష్, జిట్టగొని యాదయ్య, మాజీ సర్పంచ్ మాదగోని రాజేష్, పందుల నరసింహ , మధు ప్రసాద్, బీసం విజయ్, పందుల పర్వతాలు,సూర్య ప్రకాష్, బొడ్డు యాదయ్య, మునుగోటి సాయి, పందుల ఉదయ్, బండారు మల్లేష్, వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు ఉన్నారు.

**తుంగతుర్తి :** స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశానుసారం సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోమండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి మిఠాయి పంపకం చేసి సోనియా గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు దొంగ ర గోవర్ధన్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణను ఇచ్చిన వ్యక్తి సోనియాగాంధీ అని, ఆమె పేద ప్రజల అభివృద్ధి కోసం 6 గ్యారెంటీలను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు.



అందులో ఒకటైన మహాలక్ష్మి పథకానుసారం నేడు అనగా శనివారం మధ్యాహ్నం నుండి మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో యువజన నాయకుడు పెద్ద బోయిన అజయ్ కుమార్, పెంద్యం రామ్మూర్తి, ఓరుగంటి సత్యనారాయణ, కొండరాజు, ఉప్పుల రాంబాబు, గుణ గంటి రమేష్, పోయిన నాగరాజు, పరశురాం, నాయకులు పాల్గొన్నారు.

**చిట్యాల :** కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు సదర్భంగా



స్థానిక కనకదుర్గ సెంటర్లో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ సోనియాగాంధీ పుట్టినరోజు తెలంగాణ ప్రజలకు ఓ పండుగ అని అన్నారు.ఆమె పుట్టిన రోజే ప్రత్యేక రాష్ట్రం ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. 2009, డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ మొదలైందని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకుని ఉక్కు సంకల్పంతో సోనియమ్మ మన ఆకాంక్షలు నెరవేర్చారని అన్నారు. 'తెలంగాణ తల్లి ఎలా ఉంటుందో మనం చూడలేదు. తెలంగాణ తల్లి సోనియమ్మ రూపంలో ఉంటుందని మనకు భరోసా ఇచ్చింది. తెలంగాణ ప్రజలు కృతజ్ఞత భావంతో ఉంటారని మొన్నటి ఎన్నికల తీర్పుతో నిరూపించారు. సోనియా గాంధీ ఏ నిర్ణయం తీసుకున్న ఉక్కు సంకల్పంతో ముందుకు వెళుతుంది ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ప్రకటిస్తే ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కనుమరుగు అవుతుంది అని తెలిసిన కూడా తెలంగాణ రాష్ట్రం ప్రకటించి ఉక్కు మహిళగా పేరు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటన్ వెంకన్న, కౌన్సిలర్లు జడల పూలమ్మ చిన మల్లయ్య, కోనేటి కృష్ణ, రెమిడల లింగ స్వామి, సర్పంచులు జనగం రవి, అద్దెల నర్సిరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీపతి, శేపూరి యాదయ్య, ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, అద్దెల లింగారెడ్డి,ఎండి ఇబ్రహీం, కుక్కల మోహన్, జంపాల వెంకన్న, పాల శివ, బోడ స్వామి, బోడ శీను, సల్ల రాజు, మూబిన్ తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశానుసాం మండల



కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి మీఠాయి పంపిణీ చేశారు. ఆనంతరం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వి రాజ్, మండల కాంగ్రెస్ నాయకులు ఎండి అక్రమ్, ఎండి నాసర్, సాల్వేరు లింగం,వార్డు సభ్యులు గొలుసుల ప్రసాద్, కొమ్ముశేఖర్, కోట సుధాకర్, ఆముద లక్ష్మణ్, భూపతి నర్సింహా, ఎండిఖరీం, గురుకు శివ, కేశవదాసు ఉదయ్, షబ్బీర్, పల్లపు రవి, గుంటోజు సైదాచారి, జవ్వాజి శ్రీకాంత్, గోదాస్ సాయి, లవణం సాయి, సింగరాజు యశ్వంత్, లవణం కృష్ణ, అజర్, బర్ల స్వామి, శివరాంజన్, రిజ్వాన్, అరుణ్, ఆరిఫ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**సిరిపురంలో :** మండలంలోని సిరిపురం గ్రామంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి మీఠాయి పంపిణీ చేశారు. ఆనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సిరిగి రెడ్డి నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్న అమరేందర్, వార్డు సభ్యులు, పున్న విజయలక్ష్మి వేంకటేశం, గంజీ జగధీష్, మామిడి పెంటయ్య, కూనూరు రమేష్, పున్న రామ లక్ష్మయ్య, కూనూరు రాజయ్య, దోర్నాల యాదగిరి, మణీ కూమార్, విశ్వనాథం, పగడాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**నల్గొండ టౌన్ :** నల్గొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు



కార్యాలయంలో శనివారం ఉదయం తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ సుమన్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహా మంచిమాట

కోదాడ, మేజర్‌న్యూస్ ః కులం అడ్డుగోడలు – మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్థాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ”కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ–ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు” అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ”ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని” కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలుపుతున్నారు. మత విశ్వాసం, కులహౌదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు. నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృాఎష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి. రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలువుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్థాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన 'పాపానికి' ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





కోదాడ, మేజర్ న్యూస్ : సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగవేటి రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, పార సీతయ్య, కందుల కోటేశ్వరరావు, గందం యాదగిరి, కొల్లా కోటిరెడ్డి, సుబ్బారావు, బషీర్, శ్రీను, నిరంజన్ రెడ్డి, చింతలపాటి శ్రీను, తెప్పని శ్రీను, పెండెం వెంకటేశ్వర్లు, షాబుద్దీన్, బాల్ రెడ్డి, మదార్, పంది తిరపయ్య, దాదావలి, పాలూరి సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు ఎం :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుల ఏఐసీసీ



మాజీ అధ్యక్షురాలు తెలంగాణ రాష్ట్ర ప్రదాత శ్రీమతి సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్ర లో పార్టీని కోల్పోయిన సరే తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన శ్రీమతి సోనియా గాంధీ ప్రజలు నమ్మి అధికారం ఇచ్చినందుకు వారి ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య నాయకత్వంలో పని చేస్తానని నేడు సోనియా గాంధీ జన్మ దినోత్సవం సందర్భంగా మహిళలకు ఉచిత ఉర్టీసీ బస్సు ప్రయాణం,తెల్ల రేషన్ కార్డు దారులకు 10 లక్షల రూపాయలతో ఆరోగ్యశ్రీ పథకాలను నేడు మధ్యాహ్నం నుండి ప్రారంబించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు మర్యాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నాగం లక్ష్మారెడ్డి, ఓబిసి మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పాశం వినోద వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**చండూరు :** స్థానిక సెంటర్‌లో నిర్వహించినటువంటి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కోడి గిరి బాబు, కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్ ధోటీ సుజాత వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఇచ్చినటువంటి సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుకు సహకరించిన ప్రతి కార్యకర్తకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్మికొండ జనార్ధన్, పున్న ధర్మేందర్, భీమనపల్లి శేఖర్, భూతరాజు వేణు, నల్ల గంటి మల్లేశం, వడ్డేపల్లి భాస్కర్, కౌన్సిలర్ గిరిధర్, గండూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



**అడ్డగూడూరు :** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం సోనియా



గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్విట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్రాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు పోలెబోయన లింగయ్యయాదవ్, ఎంపీటీసీ భారతమ్మ, పట్టణశాఖ అధ్యక్షులు పూలపెల్లి సోమిరెడ్డి కాంగ్రెస్ నాయకులు గోలి రాంరెడ్డి, గూడెపు పాండు, నిమ్మనగోటి జోజి, రాచకొండ రమేష్, బాలెంల రమేష్, మారిశెట్టి మల్లేష్, నాగులపెల్లి రమేష్, భీష్మారెడ్డి, ముత్తమ్మ, ధనమ్మ, తుప్పతి నరేష్, జహంగీర్, గండెల హరీష్, గండెల రవి, భూపాల్, మధు, రవి పాల్గొన్నారు.

**కోదాడ టౌన్ :** కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకుడు షేక్ రఫీ





ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనగల రాధాకృష్ణ వికలాంగుల ఆశ్రమంలో పండ్లు పంచిపెట్టారు. గిద్దె రాజేష్, దొంతగాని అంజయ్య గౌడ్, చింతకుంట్ల సూర్యం, షేక్ నాగుల్ మీరా పాల్గొన్నారు.

**కోదాడ రూరల్ :** కాంగ్రెస్ పార్టీ 17వ వార్డు ఇన్‌చార్జీ షేక్ దాదావలి ఆధ్వర్యంలో



సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగవేటి రామారావు, నెల్లూరి వెంకటేశ్వరరావు, గుండపునేని అంజన్ రావు, రామినేని శ్రీను, యానం ప్రతాప్‌రెడ్డి, బూసాని మల్లారెడ్డి, ఈదా రవిచంద్ర, ఖాశిం, మౌలాలి, సైదా, నయీం, అహ్మద్ పాల్గొన్నారు.

**నడిగూడేం :** కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు మండల కేంద్రం తోపాటు అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లో బాబు జగ్జీవన్‌రామ్,అంబేద్కర్ విగ్రాహాల చౌరస్తా లో మండల పార్టీ ఆధ్వర్యం లో నిర్వహించిన వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షులు బూతుకూరు వెంకట్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్,రపధానకార్యదర్శి వేపూరి సుధీర్,మండల పరిషత్ ఉపాధ్యక్షులు బడేటి వెంకటేశ్వర్లు,సర్పంచ్‌లు గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్,గుర్రం నీలిమా గాంధీ ,ఎంపిటీసీ గుండు శ్రీ నివాస్, నాయకులు దేవబత్తిని



రమేష్ ప్రసాద్,బాణాల నాగరాజు,మొక్క బిక్షపతి,కళింగ రెడ్డి,రేపాల పురుషోత్తం,పందిరి వెంకట్ రెడ్డి, దున్న శ్రీనివాస్,గుజ్జా అంజీ,పల్లపు శ్రీనివాస్, గుండు లింగరాజు,గుండు విజయ రామారావు,కాసాని శివ కృష్ణ,వేల్పుల సోమయ్య,బొడ్డు గోవర్ధన్,నలమద వీరబాబు,దున్న రాజు, వల్లెపు శ్రీనివాస్,పుట్ట చంద్రయ్య,కంభంపాటి శ్రీనివాస్, దున్న లింగయ్య,పాతకొట్ల రాము,బూరుగడ్డ థామస్,గ ంటెపంగు విజయ్,దున్న శ్రీకాంత్,దేవరంగుల నాగభూషణం,కాసని బిక్షం, వెంకన్న, నాగరాజు,సందిఫ తదితరులు పాల్గొన్నారు.

**గుండాల :** కాంగ్రెస్ అగ్ర నాయకురాలుసోనియా గాంధీ 72 వ జన్మదినాన్ని



పురస్కరించుకొని గుండాల మండలంలో వివిధ గ్రామాలతో పాటు గుండాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అవరణలో కేక్ కట్ చేసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నపర్తి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ తల్లి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయక సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరంగా ఉందని ఇందులో భాగంగా మా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోనియా గాంధీ జన్యదినాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం స్త్రీలకు ఇవ్వడం ఎన్నికల హామీల్లో భాగమేనని అన్నారు ఈ కార్యక్రమంలో పొడిచేటి వెంకన్న, చిందం ప్రకాష్, మండల కో ఆప్షన్ నెంబర్ షరుపుద్దీన్, ఆవుల సాయి ప్రసాద్, సిరాజుద్దీన్, దేవరాయ రమేష్, మైస రమేష్, తదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ :** తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పట్టణం లో



శనివారం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ మాట్లాడుతూ తెలంగాణ తల్లి సోనియమ్మ తెలంగాణ ఇచ్చినందుకు ప్రజలు ఋణము తీర్చుకుని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం ఇచ్చి ఆమె పట్ల విధేయత చాటుకున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సారధ్యంలో పేద ప్రజలకు మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేయడానికి సిఎం రేవంత్ రెడ్డి మంత్రి వర్గ టీం కృత నిశ్చయంతో పని చేస్తుందని అయన తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలలో రెండు పథకాలను అమలుపరిచి ఈ రోజు మధ్యాహ్నం మహిళలకు ఉచిత బస్సు పాస్ ప్రయాణం లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాస్ జాన్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పడిత్య దేవేందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పున్న వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**నాగారం :** నాగారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం సాకారం చేసిన తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు నాగారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచి బాణాసంచాలు కాల్చి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ ఆకుల బుచ్చిబాబు మాట్లాడుతూ సోనియా గాంధీ ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందని తెలిసి కూడా తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించారని, ఆరు గ్యారెంటీ లలో ఒకటైన మహిళలకు ఉచిత ప్రయాణం మహాలక్ష్మి పథకం ఈ రోజు ప్రారంభించడం చాలా శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోడును లింగయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యలమకంటి సోమయ్య వెంకటభిక్షం, నాతి వీరమల్లు, పాశం యాదవరెడ్డి, గుంటకండ్ల అశోక్ రెడ్డి, భయ్యం వెంకన్న, పానుగంటి నర్సిరెడ్డి, కొండం మల్లేష్, బెల్లి సైదులు . జి.లింగ య్య, రామ్మూర్తి, పంది శ్రీను, సేవాదళ్ షేక్ అక్బర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



నూతన ఉప ముఖ్యమంత్రి

# భట్టి విక్రమార్కను కలిసిన వెంకిర్యాల ఎంపీటీసీ



బీబీనగర్, మేజర్,న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను, భువనగిరి నూతన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డిలను మండలంలోని వెంకిర్యాల గ్రామ ఎంపీటీసీ గండు వసంతబస్వయ్య యాదవ్ శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భట్టి విక్రమార్క తెలంగాణ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కుంభంని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీబీనగర్ కాంగ్రెస్ శ్రేణులు



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అసెంబ్లీలో శనివారం ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా బీబీనగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని కుంభం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య, నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్, ఎర్రం మనోహర్, పంజాల సత్తయ్య, పంజాల వెంకటేష్ గౌడ్, గోళి నర్సింహ రెడ్డి, సోమ ముత్యాలు, పంజాల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకుల శ్రీకాంత్, సాయి, వేణు, సదానంద, వినోద్, శివ, కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన స్థానిక కౌన్సిలర్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలక పరిధి తంగడపల్లి 4వ వార్డులోని ఎస్సీ స్మశాన వాటికలో సీసీ రోడ్డు పనులను స్థానిక కౌన్సిలర్ అంతటి విజయలక్ష్మి బాలరాజు గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉబ్బు వెంకటయ్య, గ్యార కృష్ణ, ఇప్ప వెంకటేష్ బత్తుల లింగస్వామి గౌడ్, ఊదరి మహేష్, ఊదరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# పోచమ్మ గుడి వద్ద మొక్కులు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు



## ఎమ్మెల్యే బాలునాయక్‌కు పలువురు అభినందనలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గం చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్. బాలునాయక్ 32వేల పైచిలుకు ఓట్లతో అఖండ విజయం సాధించిన సందర్భంగా కురుమేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కురుమేడు గ్రామంలో పోచమ్మ గుడి వద్ద 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిక్కొండ సాయిరాం, డి.నరేష్, నాగిళ్ళ రమేష్ బుర్రి యాదయ్య యాచారం కాటమరాజు, గండేటి. రమేష్, అనంతుల పవన్, ముద్దం శేఖర్, చిన్ను స్వామి, కురుమేటి యాదగిరి, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎస్.కె.గౌస్ పాషా, ఎండి .ఖలీల్ తదితరులు ఉన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలక పరిధి రత్నానగర్‌లో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు శనివారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రత్నానగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తామని మాట ఇచ్చి ఈరోజు అట్టి డ్రైనేజీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మాట నిలబెట్టుకున్నారని కాలనీవాసులు చాలా ఆనందం వ్యక్తం చేస్తూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అన్నారు. మునుముందు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీని రోల్ మోడల్ గా మారుతుంది అనడంలో సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, కొయ్యడ సైదులు, సంధగల్ల విజయ సతీష్, నాయకులు సుర్వి నరసింహ గౌడ్, బొబ్బిళ్ళ మురళి,



జొర్రిగల జ్ఞానేశ్వర్, తూర్పునూరి రవి గౌడ్, వర్కాల వెంకటేష్, తూర్పాటి శంకర్, నరసింహ, పస్తం రాంబాబు, యాదయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిపి ప్రకాష్ రెడ్డిని సన్మానించిన డాక్టర్ కంచుకట్ల సుభాష్



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా గతంలో ఎస్పీగా బాధ్యతలు నిర్వహించిన డిజిపి ప్రకాష్ రెడ్డిని ఫ్లోరోసిస్ విమిక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కంచికట్ల సుభాష్ మర్యాదపూర్వకంగా వారిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. వారు నల్గొండ జిల్లాలో పనిచేస్తున్నప్పుడు నల్గొండ జిల్లా ప్రజలు ఫ్లోరోసిస్ రక్కసి బలై జీవచ్ఛేవాలుగా మారిన దుస్థితిని చూసి చెల్లించి పోయారు. కంచుకట్ల సుభాష్ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం ద్వారా నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ ప్రాంత గ్రామాల వివరాలు తెలుసుకొని పోలీస్ డిపార్ట్మెంట్ తరపున ఫ్లోరోసిస్ బాధితులకు ఎలాంటి సేవలు అందియవచ్చును ఫ్లోరోసిస్ రక్కసికి బలికాకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకొనవచ్చును అను వివరాలను చర్చించారు. మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలలోని గ్రామాల ప్రజలను వాహనాల ద్వారా మర్రిగూడ మండల కేంద్రము తరలించి మెగా హెల్త్ క్యాంపును ఏర్పాటుచేయించారు. ఈ మెగా హెల్త్ క్యాంపుకు హైదరాబాదులోనీ వాసవి హాస్పిటల్, నిమ్స్ ఆస్పత్రి అదేవిధంగా నల్గొండ జిల్లా వైద్య విద్యను పరిషత్ డాక్టర్లు పెద్ద ఎత్తున పాల్గొని సుమారు పదివేల మందికి పైగా ఫ్లోరోసిస్ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు చేయించి వారికి ఉచిత మందులను అందజేశారు. ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి హైదరాబాదులో ఉన్న కేర్ ఆస్పత్రికి తరలించి ఎముకల ఆపరేషన్లు చేయించడం జరిగింది. ఆ సందర్భంలో నాంపల్లి మండలం నేరేళ్లపల్లి గ్రామానికి చెందిన సైదులుకు రెండు కాళ్లకు ఆపరేషన్ చేయించారు. ఈ ఆపరేషన్కు సుమారు 5 లక్షల వ్యయం అయినది ఇప్పుడు అతను నడవగలుగుతున్నాడు ఇలాంటి ఘటనలు నేటికీ ప్రకాష్ రెడ్డి గారు చేసిన సేవలను నల్గొండ ప్రజలు నెమరు వేసుకుంటున్నారు. అదేవిధంగా భవిష్యత్ తరాల పిల్లలు ఫ్లోరోసిస్ వ్యాధికి గురికాకుండా ఉండడానికి 25 గ్రామాలలో పోలీసు జన మైత్రి నామకరణం చేసే వాటర్ ఫిల్టర్‌లను గ్రామ గ్రామాన గ్రామ గ్రామాన ప్రారంభించారు. ఫిల్టర్ నీటిని సేవించిన ప్రజలు ఆరోగ్యంగా కరంగా ఉన్నారు. ఇట్టి విషయాలను సార్ తో చర్చించడం జరిగింది నేటికి ఆ కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో ధనుంజయ గౌడ్ సీఐ, బాల గంగిరెడ్డి వివిధ మండలాల ఎస్సైలు సీఐలు డిఎస్పీలు అందరూ కలిసి అమలు చేయడం జరిగింది. ఇంటలిజెన్స్ ఎస్పీ చైతన్య కుమార్, మద్దిరాల సుధాకర్ పందిరి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి పాఠశాలలో ఘనంగా గ్రీన్ డే

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో పచ్చదనం పక్రృతి విద్యార్థులకు అవగాహన పుడమి పచ్చగా ఉంటేనే అన్ని జీవ రాసులు ఆరోగ్యంగా ఉంటాయి జీవకోటికి అవినాభా సంబంధం ఉంటుంది అని ప్రిన్సిపాల్ అనురాధ అన్నారు. ఈ సందర్భంగా పిల్లలు పచ్చని డ్రెస్సులతో వివిధ రూపాల్లో అలరించారు. ఈ కార్యక్రమంలో కొంతము బిక్షపతి, పడమటి మురళీధర్ రెడ్డి, వెంకటేశం బి.కవిత, రమాదేవి, దయాకర్, రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

